ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శ్రీరస్తు శుభమస్తు కల్యాణప్రాప్తిరస్తు
www.eenadupellipandiri.net
ఆగస్టు 20న రాజమహేంద్రవరంలో
రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక
పరిచయ వేదికలో నమోదు చేసుకోవడానికి
ఆఖరు తేది : 17-08-2017 (గురువారం)
రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు
వివరాలకు: Ph: 8008551135, 8008550135

ఈనాడు విశాఖపట్నం

సిటీ | బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కలెక్టరేట్ వేదికగా...

గణేశ్వరరావు మంత్రాంగం

- అక్కడి నుంచే పట్టాదారు పాసు పుస్తకాల రాక!
- గోడు చెప్పుకోవడానికి వచ్చే వారిపై వల
- ఇద్దరు మాజీ సైనికుల్నీ ముంచేశాడు
- వెలుగులోకి వస్తున్న లీలలెన్నో



ఈనాడు, విశాఖపట్నం



జిల్లాలోని పలు ప్రభుత్వ భూముల్ని పప్పుబెల్లాల్లా పలువురికి రాసిచ్చేసి వాటిని క్రమంగా తన ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తున్న సర్వే ఇనస్పెక్టర్ గణేశ్వరరావు లీలలు కోకొల్లలుగా వెలుగు చూస్తున్నాయి. సాక్షాత్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోనే కొందరు దళారుల్ని ఏర్పాటు చేసుకుని వివిధ భూ సంబంధ సమస్యలపై యంత్రాంగాన్ని ఆశ్రయిస్తున్న బాధితులు తన వద్దకు వచ్చేలా చక్రం తిప్పుతున్నాడని తెలుసుకుని పోలీసులు నివ్వెరపోతున్నారు.

ప్రభుత్వ భూములకు అడ్డగోలుగా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేసిన గణేశ్వరరావు పాల్పడ్డ అక్రమాలు మరిన్ని పోలీసుల దృష్టికి వచ్చాయి. ప్రభుత్వ భూముల్ని కబ్జా చేయాలనుకునే వారికి గణేశ్వరరావు అందించే సహకారమే అత్యంత కీలకం. చట్టబద్ధ విధానంలో భవిష్యత్తులో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా అక్రమం చేయడంలో గణేశ్వరరావు సిద్ధహస్తుడు. దీంతో కబ్జాలు చేయాలనుకునేవారు గణేశ్వరరావునే ఆశ్రయించి అనుకున్న పనులు చేయించుకునేవారు. ఆయా కబ్జాల తాలూకూ అక్రమాలు చేయడానికి గణేశ్వరరావు వద్దనున్న విస్తృత మౌలిక సదుపాయాలు మరెవరి వద్దా ఉండవంటే ఎలాంటి అతిశయోక్తి కాదు.

విశాఖ రూరల్ తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన మజ్జి శంకరరావు.. గణేశ్వరరావుతో కుమ్మక్కైనట్లు పోలీసుల దర్యాప్తులో తేలినా మరో ఐదారుగురు తహసీల్దార్లు కూడా గణేశ్వరరావుకు కొమ్ముకాసి అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆయా అంశాలు కూడా నిరూపించడానికి అవసరమైన ఆధారాల్ని సేకరించే పనిలో సిట్ అధికారులున్నారు. తహసీల్దార్ల సాయం తీసుకోవడం వల్లే 1బి రిజిస్టర్లలో యథేచ్ఛగా పలువురి పేర్లను నమోదు చేయిస్తున్నట్లు నిర్ధరణ అయ్యింది. దీంతోపాటు గణేశ్వరరావు భద్రపరచిన పట్టాదారు పాసుపుస్తకాలన్నీ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచే వచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవానికి పట్టాదారు పాసుపుస్తకాలు ...మిగతా 7లో

అడ్డదారిన భూ బదిలీ

వివరాలు 7లో



ఆకట్టుకున్న స్మార్ట్ సిటీ విశాఖ శకటం



జెండా వందనం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప పక్కన కలెక్టరు ప్రవీణ్‌కుమార్, సీపీ యోగానంద్

పరిశ్రమలకు పెద్దపీట

న్యూస్‌టుడే, వన్‌టౌన్

- రూ.56,443 కోట్ల పెట్టుబడులతో 26 పరిశ్రమలు
- ఉప ముఖ్యమంత్రి చిన రాజప్ప వెల్లడి
- పోలీసు కవాతు మైదానంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో జరిగిన 26 ఒప్పందాలు త్వరలో అమల్లోకి రానున్నాయని జిల్లా ఇన్‌ఛార్జి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప వెల్లడించారు. విశాఖ జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు 26 సంస్థలు ముందుకు వచ్చాయని, వాటితో రూ.56,443 కోట్ల మేర ఒప్పందాలు జరిగాయన్నారు. వీటి ద్వారా 43,500 మందికి ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించారు. 71వ స్వాతంత్ర్య వేడుకలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు కవాతుమైదానంలో మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని హోంమంత్రి చినరాజప్ప ఆవిష్కరించారు. అనంతరం పోలీసు దళాల నుంచి గౌరవ వందనం ...మిగతా 7లో

> ‘విశాఖలో నెలకొన్న భూ వివాదాలను పరిష్కరించడంతో పాటు భూరికార్డుల తారుమారు వ్యవహారాలను చక్కదిద్దేందుకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించాం. బాధ్యులైన వారిపై కఠిన చర్యలను తీసుకుంటాం. ఇకపై ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోనున్నాం.’

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

మధ్యపేజీల్లో

మరిన్ని విశేషాలు 10, 11, 16 పేజీల్లో



జయహో.. జయహో.. పాటకు నృత్యం చేస్తున్న మాధవధార జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు

వ్యక్తిపై కత్తులతో దాడి



చికిత్స పొందుతున్న కిషోర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : నిత్యం జనసంచారం ఉండే ప్రాంతం.. కృష్ణాష్టమి కావడంతో ఉట్టి కొట్టే కార్యక్రమం మరింత సందడిగా ఉంది. ఇంతలో ఓ వ్యక్తిపై జరిగిన హత్యాయత్నం అక్కడ ఉత్కంఠతకు దారితీసింది. వివరాలు ఇలా ఉన్నాయి. శివాజీపాలెంలో నివాసముంటున్న పి.కిషోర్ (35) మంగళవారం రాత్రి సుమారు 7.30 గంటలకు స్నానం కోసం బాత్రూంలోకి వెళ్లాడు. స్నానం చేసి బయటకు వస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి వచ్చారు. మీరెవరని కిషోర్ వారిని ప్రశ్నించాడు. విజయనగరం నుంచి వచ్చామని చెప్పారు. ఇంతలోనే ఒక వ్యక్తి కిషోర్ ముఖంపై వస్త్రం వేశాడు. మరో వ్యక్తి కత్తితో కడుపులో పొడిచాడు. కిషోర్ కేకలు వేస్తుండగా వారి పని ముగించుకొని వెళ్లిపోయారు. చుట్టుపక్కల వారు చూసి 108కి ఫోన్ చేశారు. ప్రథమ చికిత్స చేసి కేజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం కిషోర్ పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న ఎంవీపీ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మంచంపై రక్తపు మరకలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ తగాదాలే కారణం..

కుటుంబ తగాదాలే కారణమని కిషోర్ సోదరి గౌరీ అనుమానిస్తున్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. వీరు విజయవాడ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. ఇతనికి విజయనగరం ప్రాంతానికి చెందిన అనురాధాతో పది సంవత్సరాల కిందట వివాహం జరిగింది. అయితే ఆమె భర్తతో కలిసి ఉండటం లేదు. దీంతో కిషోర్ మానసికంగానూ ఇబ్బంది పడ్డాడు. అయితే రెండు రోజుల కిందట భార్య వచ్చి ఒక రోజు భర్త దగ్గరే ఉంది. మళ్లీ ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఆమె వెళ్లిన రెండో రోజే ఈ సంఘటన చోటు చేసుకుందని తెలిపారు. గతంలో కిషోర్ తాపీ మేస్త్రీ పనిచేయగా.. ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నట్లు చెప్పారు.

పూర్వ విద్యార్థుల కలయిక



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆర్.ఈశ్వరన్ తదితరులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: వికాస్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని రివెల్స్-2017 పేరుతో అక్కయ్యపాలెంలోని పోర్టు కళావాణి ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థుల్లో ఉన్నత పదవుల్లో స్థిరపడినవారు సైతం పాల్గొన్నారు. కార్యక్రమానికి సీఈఓ అండ్ హెచ్.ఒ.డి. ఆర్.ఈశ్వరన్ అధ్యక్షత వహించారు. జె.ఎం.డి. మండవ ప్రసన్న, వైద్యులు ఇప్పిలి కౌషల్, కె.కవిత తదితరులు పాల్గొన్నారు.

వివిధ సంఘటనల్లో నలుగురి మృతి

నగర పరిధిలో మంగళవారం చోటుచేసుకున్న పలు సంఘటనల్లో నలుగురు వ్యక్తులు మృతిచెందారు. భవనంపై నుంచి పడి ఒకరు..ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి, బస్సులో ప్రయాణిస్తూ అస్వస్థతకు గురై ఒకరు..అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందారు.

భవనంపై నుంచి పడి యువకుడు..

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలోని ఓ అపార్టుమెంటు ఐదో అంతస్తు నుంచి జారి పడి యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా వీటీ అగ్రహారానికి చెందిన బొత్స రమేషన్ నాయుడు(28) ముస్తఫ కూడలిలోని విజయ టవర్స్ ఐదో అంతస్తులో స్నేహితులతో నివాసముంటున్నాడు. సోమవారం రాత్రి సినిమాకెళ్లి తిరిగి వచ్చే సమయంలో టిఫిన్ పొట్లం తెచ్చుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో అది తెరిచేసరికి దుర్వాసన రావడంతో పారవేసేందుకు బయటకు వచ్చి, పిట్టగోడ లేకపోవడంతో జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి చిన్నాన్న అప్పలనాయుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని..

మాధవధార, న్యూస్‌టుడే: ఎన్ఏడీ వద్ద మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బిర్లా కూడలి నుంచి స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులను తీసుకువెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎన్ఏడీ సిగ్నల్ వద్ద ఆగింది. గ్రీన్‌సిగ్నల్ పడిన తర్వాత బస్సు బయలుదేరింది. అదే సమయంలో ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఢీకొంది. ప్రమాదంలో అతనికి కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. మృతుడి వివరాలు తెలియలేదని ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపారు. స్థానికులను వాకబు చేయగా అతను కొంతకాలంగా ఎన్ఏడీ వద్ద యాచన చేసుకుంటూ జీవిస్తున్నాడని చెబుతున్నారు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని ఎయిర్‌పోర్టు పోలీసులు కోరారు.

ఆర్టీసీ బస్సులో అస్వస్థతతో..

అడివివరం, న్యూస్‌టుడే: విజయనగరం నుంచి సింహాచలం వస్తున్న బస్సులో మంగళవారం ఓ వ్యక్తి మరణించాడు. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన ప్రకారం వివరాలు.. విజయనగరం నుంచి వస్తున్న పల్లెవెలుగు బస్సులో విజయనగరానికి చెందిన వుల్లూరు శ్రీనివాసరావు (41) అనే వ్యక్తి సింహాచలం వచ్చేందుకు టిక్కెట్టు తీసుకుని సీట్లో కూర్చున్నాడు. బస్సు పాత అడివివరం సమీపానికి వచ్చేసరికి ఆయన అస్వస్థతకు గురయ్యాడు. సిబ్బంది 108 వాహనానికి సమాచారం అందించారు. ఆ వాహనం వచ్చేలోగా బస్సు సింహాచలం బస్‌స్టాండుకు చేరుకుంది. 108 సిబ్బంది పరీక్షించగా శ్రీనివాసరావు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధరించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు మృతదేహాన్ని విజయనగరం తీసుకెళ్లారు.

అనుమానాస్పద స్థితిలో..

మధురవాడ, న్యూస్‌టుడే: పోతినమల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సీఐ కె.లక్ష్మణమూర్తి తెలిపారు. ఆ వివరాలు.. 4వ వార్డు పరిధి ఆర్‌హెచ్‌కాలనీకి చెందిన నరవ నాగేంద్ర (42) దుస్తులు ఇస్త్రీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడి భార్య రెండేళ్ల కిందట మృతి చెందింది. వీరికి పాప, బాబు ఉన్నారు. నాగేంద్ర సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. మంగళవారం ఉదయం శంభువానిపాలెం జలాశయంలో శవమై కనిపించడంతో మృతుడి తండ్రి నరవ అప్పారావు ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక ఇతర చర్యలు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం

● లంకెలపాలెం కూడలిలో బోల్తా పడిన గ్యాస్ సిలిండర్ల లారీ



లంకెలపాలెం కూడలిలో ప్రమాద దృశ్యం



బోల్తా పడిన ఖాళీ సిలిండర్ల లారీ

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జాతీయరహదారి లంకెలపాలెం కూడలిలో మంగళవారం తెల్లవారుజామున 3.30 సమయంలో మలుపు తిరుగుతున్న లారీని మరో లారీ ఢీకొంది. ప్రమాదంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లతో ఉన్న లారీ బోల్తా పడింది. పరవాడ ఎస్సై వెంకటరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సబ్బవరం నుంచి తాడిలోని ఐవోసీ బాట్లింగ్ ప్లాంట్‌కు ఖాళీ గ్యాస్ సిలిండర్ల లోడుతో వెళ్తున్న లారీ కూడలిలోని పరవాడ వైపు మలుపు తిరుగుతుండగా.. గాజువాక నుంచి విజయవాడకు జిప్సం లోడుతో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా పడి పలు సిలిండర్లు రోడ్డుపైకి వచ్చాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. జిప్సం లారీలో ఉన్న విజయవాడకు చెందిన డ్రైవర్ నాగార్జున (34), క్లీనర్ నాగేంద్రబాబు(21)తో పాటు సిలిండర్ల లారీలోని బరంపురానికి చెందిన డ్రైవర్ సింహాచలంపాత్రో (35)కి స్వల్ప గాయాలయ్యాయి. రెండు లారీల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. వెంటనే పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని హుటాహుటిన లారీలను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

అపహరణకు గురైన పసిపాప గుర్తింపు



చిన్నారిని తల్లికి అప్పగించిన సీఐ మురళి, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: నగరంలోని రెడ్నంగార్డెన్స్ ప్రాంతంలో ఈ నెల 11వ తేదీన అపహరణకు గురైన మూడు నెలల పసికందు ఆచూకీని పెందుర్తి పోలీసులు మంగళవారం కనుగొన్నారు. సీఐ జె.మురళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి మర్రిచెట్ల కాలనీకి చెందిన కె.రమణమ్మ నగరంలో యాచక వృత్తి చేసుకుంటోంది. ఆమెకు మూడు నెలల పాప ఉంది. ఈనెల 11న ఆమె ఆటోలో వెళ్తూ రెడ్నంగార్డెన్ సమీపంలో బిడ్డను ఆటోలో ఉంచి కిందకు దిగింది. ఇంతలో ఆటోడ్రైవర్ పసిపాపను తీసుకుని ఉడాయించాడు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదుపై 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి పోలీసులు బిడ్డ కోసం గాలిస్తున్నారు. మంగళవారం పెందుర్తి మర్రిచెట్లకాలనీ సమీపంలోని సాయిబాబా ఆలయంలో ఒక పసిపాప ఉందని సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు అక్కడికి చేరుకుని తమ ఆధీనంలోకి తీసుకుని ఆరాతీశారు. అదే కాలనీలో ఉంటున్న రమణమ్మ పోలీసులను ఆశ్రయించింది. సీఐ మురళి బిడ్డను బాధితురాలికి అప్పగించి మూడో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు.

ఉద్యోగావకాశాలు

WALK IN INTERVIEW

Wanted B.Ed qualified teachers with English medium scholastic background to teach Biology - VIII & IX classes, (Sal : 10,000/- and above) English, Maths, Social - V to VII Classes.

Interested candidates may attend interview on 16th & 17th Aug, 2017 from 9 A.M to 12 Noon.

MAHATHI EM SCHOOL
GOPALAPATNAM, VISAKHAPATNAM.
9666767076

కబడ్డీకి మంచి ఆదరణ ఉంది: ఎంపీ హరిబాబు

పోటీల్లో హోరాహోరీగా తలపడిన జట్లు





ప్రథమ స్థానంలో నిలిచిన మహిళల, పురుషుల జట్లకు బహుమతులు అందిస్తున్న ఎంపీ హరిబాబు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, బాలాజీ


అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: భారత్‌లో ప్రాచీన క్రీడ కబడ్డీకి మంచి ఆదరణ ఉందని విశాఖ ఎంపీ కె.హరిబాబు అన్నారు. షీలానగర్ ఎస్టీబీఎల్ మైదానంలో ఎస్టీబీఎల్ సినీ వరల్డ్, జిల్లా కబడ్డీ సంఘం సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. తొలుత బీవీకే కళాశాల, ఎస్టీబీఎల్ వైజాగ్ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో బీవీకే జట్టు విజేతగా నిలవగా, గంగవరం, లంకెలపాలెం జట్ల మధ్య జరిగిన పురుషుల ఫైనల్‌లో గంగవరం గెలిచింది. పోటీలను ఎంపీ, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎస్టీబీఎల్ ఛైర్మన్ బాలాజీ తిలకించారు. ముఖ్య అతిథిగా హాజరైన హరిబాబు మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాజకీయ ప్రస్థానం కబడ్డీతో ప్రారంభమైందన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆడి రాణించినందుకు క్రీడాకారులను అభినందించారు. విజేతలకు రూ.1.5 లక్షల నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లేళ్ల కోటేశ్వరరావు, జనార్దన్, నిర్వాహకులు జీవీ కృష్ణయ్య, ఇంద్రసేనారెడ్డి, గంగా మహేశ్, జిల్లా కబడ్డీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలు: పురుషుల కబడ్డీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గంగవరం, లంకెలపాలెం, తర్వాతి స్థానాల్లో సుధాకర్ మెమొరియల్స్, రాజాం ఉన్నాయి. మహిళల విభాగంలో బీవీకే కళాశాల, ఎస్టీబీఎల్ వైజాగ్‌లు మొదటి రెండు స్థానాల్లో నిలవగా గాజువాక, లంకెలపాలెం జట్లు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. బెస్ట్ ఆల్‌రౌండర్ ఎం.ప్రసాద్, పి.సునీత, బెస్ట్‌రైడర్ ఎం.అవినాశ్, మంగమ్మ, బెస్ట్ డిఫెన్సర్ అప్పలనాయుడు, రాజరాజేశ్వరిలకు నగదు, జ్ఞాపికలతో సత్కరించారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సర్వం... కృష్ణనామం



మహా అభిషేకం చేస్తున్న స్వామీజీలు

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆద్వర్యంలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి



న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

బెంగళూరు ఇస్కాన్ సంస్థకు అనుబంధంగా పని చేస్తున్న హరేకృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఆధ్వ ర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఎంవీపీకాలనీ ఆళ్వార్ దాస్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. హరే కృష్ణ... కృష్ణ... కృష్ణ... హరే హరే నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగింది. సంస్థ జిల్లా అధ్యక్షుడు నిష్కించిన భక్తదాస నితాయ్‌గౌ రంగ(బలరామకృష్ణులు) విగ్రహాలకు అభిషేకం వైభవంగా జరిపారు. మధుర నుంచి తీసుకువ చ్చిన లడ్డూ గోపాలుడి ఊయల సేవ జరి పారు. ఈ వేడుకల్లో భాగంగా హరినామ జప యజ్ఞం నిర్వహించారు. భక్తులు 108 సార్లు హరేకృష్ణ జపమంత్రం ఉచ్చరిస్తూ భక్తితో మునిగిపోయారు. వచ్చిన భక్తులందరికి ఉచి తంగా ప్రసాదం అందజేశారు. మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ వేడుకల్లో పాల్గొని నితాయ్ గౌరంగలను దర్శించుకున్నారు. మైదానంలో కృష్ణుడిచిత్రం విశేషంగా ఆకట్టుకుంది. తులసి మాత విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో భక్తులు రావటంతో రద్దీ నెలకుంది.



హరేరామ జపయజ్ఞంలో పాల్గొన్న భక్తులు



భక్తిగీతాలను ఆలపిస్తున్న చైతన్యబ్రదర్స్



అలంకరణలో తులసి మాత

క్యూ1 ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యశిబిరం



ప్రత్యేక శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రమణమూర్తి

ఆరిలోవ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా నగరంలోని హెల్త్‌సిటీ ఆవరణలో ఉన్న క్యూ1 ఆసుపత్రిలో మోకాళ్ల నొప్పులను జయిం చండి... ఆనందంగా జీవించండి పేరిట ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు ఆసు పత్రి వర్గాలు ఒక ప్రక టనలో తెలిపాయి. కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స వైద్య నిపుణులు రమణమూర్తి ఆధ్వ ర్యంలో ఈనెల 15 నుంచి 31 వరకూ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో ఎక్స్‌రే, కీళ్ల వాతం రక్తపరీక్షలు, ఫిజియోథెరపీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ కన్సల్టే షన్, అవగాహన వంటివి నిర్వహిం చారు. అన్ని వర్గాల వారు ఈ సేవ లను వినియోగించుకోవాలని డాక్టర్ రమణమూర్తి కోరారు.

అలరించిన హిందూస్థాని గాత్రకచేరి

మద్దిలపాలెం,న్యూస్‌టుడే: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ(కళా భారతి) ఆధ్వర్యంలో వారంరోజుల పాటు నిర్వహిస్తున్న నేషనల్ ఎమి నెన్స్ అవార్డుల వారోత్సవాలు నాల్గో రోజుకు చేరుకున్నాయి. మంగళ వారం పూనేకు చెందిన మంజుషకర్మ కర్ పటేల్ హిందూస్థాని గాత్రకచేరి చేశారు. పలు కీర్తనలు ఆలపించి సంగీత ప్రియులను మంత్రముగ్ధ లను చేశారు. సుహాష్‌శాస్త్రి (తబల), సురేంద్రభారతి(హార్మోని)పై సహ కారం అందజేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా తూర్పునావికదళ వైస్‌అడ్మిరల్ బిస్త్ పాల్గొని జ్యోతిప్ర జ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సీఎస్ఎన్ రాజు, జీఆ ర్కేప్రసాద్(రాంబాబు), విజయ్‌నిర్మాణ్ కంపెనీ అధినేత సూరపునేని విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

విదేశీయుల సందడి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : సాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విదేశీయులు పాల్గొని భారతదేశం పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చాటారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా నగరంలోని సాగర తీరంలో ఉన్న ఒక హోటల్‌లో మంగళవారం జాతీయ పతా కావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రష్యా, అమెరికా దేశాలకు చెందిన కొందరు విదేశీయులు త్రివర్ణ పతాకాలను దుస్తులకు అలంక రించుకున్నారు. అనంతరం పతాకానికి శాల్యూట్ చేస్తూ తమ అభి మానాన్ని గౌరవాన్ని వెల్లడించారు.





త్రివర్ణ పతాకాన్ని తమ దుస్తులపై అలంకరించుకుంటున్న విదేశీయులు

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

మంత్రి గంటా

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: పాఠశా లలు, కళాశాలల్లో వైద్య ఆరోగ్య శిబిరా లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసర మైన ఆరోగ్యసలహాలు అందించాలని మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశిం చారు. మంత్రి నివాసంలో జిల్లా విద్యాశాఖాధికారి, వైద్యఆరోగ్యశాఖాధికారి, ఎస్.ఎస్.ఎ. పథక సంచాలకులు, ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి, పద్మశ్రీ ఆసుపత్రి డాక్టర్‌లతో సమావేశమయ్యారు. ఆరోగ్య కార్డులు తయారుచేసి, వాటికి ఆధార్‌తో అనుసంధానం చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్య కార్డులు తయారు చేయాలని ఆదేశించారు.

ఉత్సాహంగా కేక్ పోటీలు



కేక్ కోస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిరిపురం ఫ్యూజన్ ఫుడ్ హోటల్లో జరిగిన 71 అడుగుల కేక్‌ను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కట్ చేశారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, పోలీసు కమిషనర్ యోగానంద్‌లు హాజరై తయారిదారున్ని అభినందించారు. ఈ సందర్భంగా కేక్ తినే పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులందించారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. శివశంకర్, గుజరాత్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.పి.భట్ మంగళ వారం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. న్యాయమూర్తులకు ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలిం గనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన మండపంలో పండి తులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ ఏఈవో ఆర్వీఎస్వీ ప్రసాద్ స్వామి ప్రసాదం అందజేశారు.



అప్పన్న ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్



కప్ప స్తంభం వద్ద పూజలు చేస్తున్న గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భట్

చిన్న పిల్లల గుండె సంబంధిత సమస్యల కొరకు
KIMS HOSPITALS™
ప్రఖ్యాత పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్
డా. సుదీప్ వర్మ, MD (Paediatrics), FNB (Paed. Cardio)
కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్
కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్
ప్రతి నెల 1వ & 3వ శుక్రవారం (18 ఆగష్టు), వైజాగ్ లో కన్సల్టేషన్ కొరకు అందుబాటులో ఉంటారు. ఉ.10 గం॥ నుండి మ.3 గం॥ల వరకు
స్థలం: డాల్ఫిన్ డయాగ్నోస్టిక్స్ సర్వీస్, కె.జి.హెచ్. రోడ్, మహారానిపేట, విశాఖపట్నం.
అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి:
0891- 2564113, 258, 2616 / 70959 46699
క్రిష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్)
మినిస్టర్ రోడ్, సికింద్రాబాద్-500 003, తెలంగాణ, ఇండియా,
ఫోన్: 91-40-4488 5000, ఫ్యాక్స్: 91-40-2784 0980
సికింద్రాబాద్ | కొండాపూర్ | నెల్లూరు | రాజమండ్రి | శ్రీకాకుళం | ఒంగోలు

పెందుర్తి

కార్పొరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూలు

పెందుర్తి : 2017-18 ఆర్థిక సంవత్సరానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆగస్టు 17, 18 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పెందుర్తి ఎంపీడీవో బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 17వ తేదీన సరిపల్లి ఐవోబీ, ఏపీజీవీబీ, పెందుర్తి ఆంధ్రాబ్యాంకులు, 18వ తేదీన రాంపురం ఎస్‌బీఐ, ఐవోబీ, సబ్బవరం ఏపీజీవీబీ బ్యాంకుల ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తారని పేర్కొన్నారు.

మహేశ్వరరావుకు ప్రశంసాపత్రం

పరవాడ, న్యూస్‌టుడే: విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు పరవాడ పోలీసు స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ ఎం.ఊమామహేశ్వరావుకు మంగళవారం హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, సీపీ యోగానంద్ ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. నగరంలోని పోలీస్‌బ్యారెక్స్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన ఈ ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఎదలో.. మదిలో.. మువ్వన్నెల పతాకమే..



పెందుర్తి భాష్యం పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థుల విన్యాసం

విశాల నీలాకాశం మువ్వన్నెల జెండాలతో త్రివర్ణ శోభితంగా మారిపోయింది. వీధివాడా జైహింద్ నినాదాలతో మారుమోగిపోయింది. 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం నియోజకవర్గంలోని పెందుర్తి, వేపగుంట, సబ్బవరం, పరవాడ ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. పాఠశాలల్లో, కళాశాలల్లో, కార్యాలయాల్లో, పరిశ్రమల్లో, కాలనీల్లో మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల దేశభక్తి గీతాల ఆలాపన, సాంస్కృతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతి ఒక్కరి గుండె నిండా జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది.





పార్లుపాలెం ఎస్సీ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో..



వేపగుంట ఆటోస్టాండులో జెండా వందనం



పరవాడ పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు మిఠాయిల పంపిణీ



నరవ బెహరా పాలిటెక్నికల్ కళాశాలలో..



సబ్బవరం పోనీర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో



అంతకాపల్లిలో జెండా ఆవిష్కరణ



శానాతివానిపాలెం పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల అందజేత



పరవాడ మండల పరిషత్తు కార్యాలయం వద్ద



విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేస్తున్న ఎన్టీపీసీ జీజీఎం ఎస్.కె.సిన్హా







సబ్బవరం మండల పరిషత్ కార్యాలయంలో.., సబ్బవరం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులకు సన్మానం, పెందుర్తి లిటిల్‌ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



పరవాడలో 80 అడుగుల జాతీయపతాకాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



పెందుర్తిలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి



వేపగుంట బీసీకాలనీలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న స్థానికులు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 96522 26521, 97012 98019, 80085 35323

ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

పెందుర్తి

గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): **జయ జానకి నాయక**
శ్రీనరసింహ: **నక్షత్రం**
సుకన్య: **నేనే రాజు నేనే మంత్రి**
సౌజన్య: **ఫిదా,** శంకర: **లై**
సత్యం: **గౌతమ్‌నంద**
మౌర్య: **జయ జానకి నాయక**

గాజువాక సినిమాలు

కన్య: **జయజానకి నాయక, శ్రీకన్య:** ఫిదా, **శ్రీకన్య హెవెన్:** దర్శకుడు, లక్ష్మీకాంత్: **నేనేరాజు నేనే మంత్రి,** లక్ష్మి: **నేనే రాజు నేనే మంత్రి,** విశేష్ : **వాసుకి,** మినీ మోహినీ: **వైశాఖం,** మోహినీ (35ఎంఎం): **లై,** మోహినీ (70ఎంఎం) : **జయ జానకి నాయక**

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: లై (మార్నింగ్ షో, ఫస్ట్ షో), **జయ జానకి నాయక** (మ్యాట్నీ, సికెండ్ షో) స్క్రీన్ 2 : ఫిదా





హోంమంత్రి చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచి మాధవీలత

18న సామూహిక కుంకుమ పూజలు

వేపగుంట, న్యూస్‌టుడే : శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని 18వ తేదీన నాయుడుతోట సంతోషిమాత ఆలయంలో, రవినగర్ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, కోటనరవ సంతోషిమాత ఆలయంలో, ప్రహ్లాదపురం లలితాదేవి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు ఆయా ఆలయ కమిటీలు తెలిపాయి. పూజల్లో పాల్గొనదలచినవారు ముందుగా పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

వెన్నెలపాలెం పంచాయతీకి స్వచ్ఛభారత్ అవార్డు

పరవాడ, న్యూస్‌టుడే: శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న పరవాడ మండలంలోని వెన్నెలపాలెం పంచాయతీ స్వచ్ఛ భారత్ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం నగరంలోని పోలీస్‌బ్యారెక్స్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో హోంమంత్రి చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా సర్పంచి బండారు మాధవీలత స్వచ్ఛభారత్ అవార్డును అందుకున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



అన్నసమారాధన నిర్వహిస్తున్న శరగడం చిన అప్పలనాయుడు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని పలు ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు, అన్నసమారాధనలు జరిగాయి. 71వ వార్డు దుర్గానగర్‌లోని కబూతర్ ఖానా ఆశ్రమ స్వామీజీ భీమ్‌రామ్ బాపూ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు శరగడం చిన అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని 200మందికి ఉచితంగా భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం వెయ్యి మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎం. అప్పలనాయుడు, కరక ముత్యాలు, పి. నరసమ్మ, కె. సంతోష్ అప్పారావు, ఎస్. బుజ్జి, సతీష్, మళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

★ రాంపురంలోని శ్రీకృష్ణ మందిరంలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ, సర్పంచి రెడ్డి నారాయణరావు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. స్థానిక శ్రీకృష్ణ కమిటీ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.

వేపగుంట, న్యూస్‌టుడే : భరత్‌నగర్-అప్పన్నపాలెం మార్గంలోని లక్ష్మీనరసింహనగర్ కాలనీ శివారులోగల గోపీజన వల్లభ స్వామి(శ్రీకృష్ణ) ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి స్వామికి ఊంజల సేవ నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆవుపాలతో అభిషేకాలు చేశారు. సాయంత్రం శాంతిగీతా యజ్ఞపరిషత్ ఆధ్వర్యంలో చిన్నారులకు శ్రీకృష్ణవేషధారణ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. 72వ వార్డు తెదేపా అధ్యక్షుడు పీవీ నరసింహం హాజరై భగవద్గీత శ్లోకాల్లో శిక్షణ ఇస్తున్న బాబ్జీని అభినందించారు. అంతకు ముందు ఉదయం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు శ్రీకృష్ణుని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు ఉప్పలప్రసాదు నేతృత్వంలో అర్చకులు ఫణిశర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి.



రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

సీడ్ సన్యాసిరాజుకు..

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని సీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మాదక ద్రవ్యాల నివారణ కార్యక్రమానికి ప్రభుత్వ గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా మంగళవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో హోంశాఖ మంత్రి చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా సంస్థ కార్యదర్శి సన్యాసిరాజు ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు.



మంత్రి చినరాజప్ప నుంచి అవార్డు అందుకుంటున్న సన్యాసిరాజు

ఆరడుగుల నాగుపాము పట్టివేత



నాగుపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ గణేశ్

పెందుర్తి : జీవీఎంసీ 72వ వార్డు పరిధి అప్పన్నపాలెం ప్రాంతంలోని ఒక పూరింట్లోకి మంగళవారం ఆరడుగుల నాగుపాము చొరబడింది. విషయాన్ని స్థానికులు పెందుర్తి ప్రాంతానికి చెందిన స్నేక్‌క్యాచర్ గణేశ్‌కు సమాచారం అందించారు. అతను అప్పన్నపాలెం వచ్చి చాకచక్యంగా నాగుపామును పట్టుకుని నివాసాలకు దూరంగా విడిచిపెట్టాడు.

విద్యార్థులకు టీషర్టులు, ఉపకారవేతనాల అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం జడ్పీహైస్కూల్‌కు చెందిన 55 మంది విద్యార్థులకు టీషర్టులతో పాటు గతేడాది పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ పాయింట్లు సాధించిన ముగ్గురి విద్యార్థులకు రూ. 4500 ఉపకారవేతనాలను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు సమకూర్చారు. వీటిని మంగళవారం జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఉప ఎంపీపీ చింతకాయల సుజాత, హెచ్ఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగులు



సబ్బవరం మండలం గొట్టివాడ కాలనీలో మంగళవారం పట్టపగలు హైమాస్ట్ దీపాలు వెలుగుతూ దర్శనమిచ్చాయి. ఆర్ఈసీఎస్ అధికారులు హైమాస్ట్ దీపాల వల్ల విద్యుత్ వినియోగం పెరిగిపోతోందని, వాటి స్థానంలో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం విద్యుత్‌ను పొదుపుగా వాడాలని చెబుతోంటే అధికారులు మాత్రం హైమాస్ట్ దీపాలను పగలు కూడా వెలిగిస్తూ వృథా చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి పగటివేళ దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సబ్బవరం

'పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవొద్దు..'

సబ్బవరం, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చునని సబ్బవరం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాటజంగాలపాలెంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యాతిథిగా పాల్గొన్న శ్రీనివాసరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు మూలకారణం తల్లిదండ్రులే అన్నారు. పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తున్నారని, వారు వేగాన్ని నియంత్రించలేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. రహదారి భద్రతపై పిల్లలకు పూర్తి అవగాహన కలిగిన తరువాత మాత్రమే వాహనాలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేద వృద్ధులకు నిత్యావసర సరకులను అదనపు ఎస్సై నర్సింహమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శ్రీనివాస వర్మ, రామచంద్రరావు, కనకరాజు, కాశీవిశ్వనాథ్, రవిరాజు, నరేష్, తేజ పాల్గొన్నారు.



నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరాజు, అదనపు ఎస్సై నర్సింహమూర్తి

పాస్‌పోర్ట్ పోయినది

నేను అనగా **బాలిరెడ్డి ప్రకాష్‌**ని. వేపగుంట నుండి పార్లుపాలెం బైక్‌పై వెళ్తుండగా మార్గం మధ్యలో నాయొక్క పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. N7849567 దొరికినవారు తెలియపరచగలరు.

9515687242
7995070309

శ్రద్ధాంజలి



కీ॥శే॥ **దొడ్డి నేస్తాలమ్మ** గారు
W/o రామునాయుడు (లేటు), కోటనరవ
మరణం: 5-8-2017

అందరితో ఆప్యాయత, అనురాగాలతో మెసులుతూ కుటుంబ ఉన్నతికై తనదైన శైలితో శ్రమిస్తూ, కుటుంబ ఖ్యాతిని నలుదిక్కుల ఇనుమడింపజేసిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ...

కుమారులు	-	కోడళ్ళు
వెంకటరావు Rtd HSL	-	వెంకటరత్నం
అప్పారావు (మెడికల్)	-	మంగమ్మ
రామకృష్ణ (రాము)	-	వెంకటలక్ష్మి
డా॥ డి. సూరిబాబు	-	నాగశ్రీ M.A, B.Ed, టీచర్
కుమార్తె	**-**	**అల్లుడు**
వేగి జగది	-	శ్రీరాములునాయుడు

మనుమలు - మనుమరాళ్ళు,
మునిమనుమలు - మునిమనుమరాళ్ళు మరియు *బంధుమిత్రులు*

పెద్దకర్మ
తే॥ 16-8-2017దిన కోటనరవ గ్రామం (57వ వార్డు) మా స్వగృహంనందు జరుపబడును.
Cell: 9985856909, 9248186146, 9292504888

వేడుకగా నర్సింగబిల్లమ్మ కలశ ఉత్సవం

వేపగుంట, న్యూస్‌టుడే : నాయుడుతోట పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం నర్సింగబిల్లమ్మ అమ్మవారి కలశ ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈనెల 22న అమ్మవారి పండగను పురస్కరించుకుని ఈ ఉత్సవాన్ని రమణమూర్తి అనే భక్తుని ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ నారాయణరావు హాజరై కలశాన్ని మోశారు. ఈ సందర్భంగా 108 కలశాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. అనంతరం వేపగుంట నుంచి నాయుడుతోటలోని నర్సింగబిల్లమ్మ ఆలయం వరకు మహిళలు కలశాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బళ్ల రాంబాబు, తెలసారి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.



కలశ ఉత్సవంలో పాల్గొన్న ఎంపీపీ రెడ్డివరలక్ష్మీ

రక్తదాన శిబిరానికి స్పందన

పరవాడ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పరవాడ ఫార్మాసిటీలోని విజయశ్రీ ఆర్గానిక్స్ ఫార్మా పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. తొలుత శిబిరాన్ని కర్మాగారాల శాఖ అధికారి చిన్నారావు ప్రారంభించారు. అనంతరం విజయశ్రీతో పాటు పరిసర 15 ఫార్మా పరిశ్రమలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు 122 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సంస్థ పరిపాలన అధిపతి కిరణ్‌వర్మ, ఫార్మా ఎండీలు, జీఎంలు తదితరులు పాల్గొన్నారు. ★ సాయినార్ ఫార్మా కంపెనీలో రక్తదాన శిబిరాన్ని ఎండీ శ్రీనివాసరావు ప్రారంభించారు. 40 మంది సిబ్బంది రక్తదానం చేశారు. ★ గ్రాన్యూల్స్ ఫార్మా ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంస్థ ఈడీ సి. హెచ్. ఉమాదేవి ప్రారంభించారు.



రక్తదానం చేస్తున్న విజయశ్రీఫార్మా సిబ్బంది

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

OSMO RO CARE
BUSINESS OPPORTUNITY
An Innovative Water Purifier company with App based Business Plan for Good Returns, Looking for Dealers.
Contact 7989255690

REAL ESTATE

PLOT FOR SALE

Vuda Plots & Duplex Houses 3 BHK (44 L On Wards) In Gated Community At Tagarapuvalasa. Mob: 9848426532

JOBS

Wanted for Offshore Engineers, Accountant, Computer Operator, Fire & Safety, Welders, Electrician, Plumber, Fitter, Helpers. Cont: 70457 37533, 96207 70082.

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Vizag. 9032795333.

మాకంపెనీలో పనిచేయుటకునెందుకు ఫుల్ టైమ్/ పార్ట్ టైమ్ అవకాశం కలదు. విశాఖ జిల్లా పరిసర ప్రాంతాలవారు అర్జెంట్‌గా కావలెను. 7032229490, 8247345098.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ గాయత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, © 77310 89570, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేంజ్: © 91339 39826 & 91339 44326.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్ అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెలకు 20 వేలు పైగా ఆదా, బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజనీరింగ్ కం, వైజాగ్. © 77940 62711.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎంటర్ప్రైజెస్, © 95818 45120.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

WANTED

Wanted Hotel with Restaurant for Long Lease in Visakhapatnam or Vizianagaram Contact: 0891-6666202 (10AM - 7PM only)

FOR SALE

Institute Highly reputed & Running Successfully for 20+ yrs. A/C Class rooms, Com. lab, with all infra-structure Old Gajuwaka © 8015816044, 9886433122.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

TWWS We undertake 4 1/2, 6 1/2 Collapsed Bores & Redepthour Speciality High Pressure Rig. Dealers in Sub. Mersible Motors © 9494012215, 8978753762.

COMPUTERS

కేవలం 2 Hoursలో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద IInd hand Laptop & Computers అమ్మబడును, కొనబడును. Cont: 9866321992.

COMPUTER EDUCATION

Govt కంప్యూటర్ ట్రైనింగ్ నిమిత్తం GVMC పరిధిలో సొంత ఇన్‌స్టిట్యూట్ (15 కంప్యూటర్స్+ క్లాస్ రూం) కలిగివున్నవారు లేదా నూతనంగా ప్రారంభించదలచినవారు వెంటనే Con: 9441377716.

EDUCATION

TUITIONS

IIT/ Bitsat/ Neet & Long Term exclusively only for Chemistry, Maths, physics at Home/ Institute A/C Classes © 9989399329, 9441716866.

Engineering & Polytechnic Tuitions: BE, B.Tech, Dip, B.Sc, B.Com., MBA, BBM. Spoken Hindi, English, C, C++ Java, Autocad. © 9347046459.

"AIMS Home Tuitions" LKG- XII (ICSE/ CBSE/ SSC) Inter (MPC/ BiPC/ MEC) M.Com, IIT- JEE/ NEET/ MBBS/ B.Tech (all BR) by IITians. © 9247518007.

HOME TUTIONS

"ACHIEVERS" HOME Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

DISTANCE EDUCATION

M.Tech, B.Tech, MBA, MCA, BSc, BCom Discontinued Complete In One Sitting. Eligible For Pvt/govt Jobs. © 7036552474

HEALTH CARE

మందు మాన్పించబడును. త్రాగేవ్యక్తికి తెలియకుండా (ఆల్కహాల్-డ్రగ్స్), సెక్స్ పవర్ పెంచుకొనుటకు, సెక్స్-మానసిక, జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. 9676304048, 7661970899.

WEIGHT LOSS CENTERS

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికే సాధ్యమవుతున్న రిజల్ట్స్ 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మెడల్ ఫ్రీ. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టనైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లెం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

INVERTORS/UPS

Amaron, APC, Exide, Luminous, Microtek, Sukam, Home UPS & all kind of UPS/ Inverters, Solar Power, Sales & Services © 0891-6454245, 9393094519.

PEST CONTROL

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services © 9000253382, 9010001239.

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ గోల్డెన్ ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు దీర్ఘకాల మంచాన ఉన్న వారికి భోజనం, వసతి 24 గం॥ ఆయా, నర్సింగ్, డాక్టర్స్, అంబులెన్స్ మీ ఇంటి వద్దకే మా సేవలు. © 9247245777, 8886534108.

వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. © 9640428395.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లు మీ ఇంటికి పంపగలం. © 9553731122/ 9640751122.

జిల్లాపరిషత్ జం॥ దుర్గా ఓల్డేజ్‌హోమ్ నర్సింగ్ సర్వీస్, వృద్ధులకు, పక్షవాతం, మంచాన ఉన్నవారికి హోమ్‌లో సర్వీస్ మరియు మీ ఇంటికి కూడా పంపబడును. © 9966649781.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥ డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. © 9100817761/ 62

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆత్మసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. © 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

3&2 BHK Deluxe Flats for Sale with 2 Lifts, 100% Vastu & All Amenities @ Last Bus Stop, P.M.Palem. Ph: 7993863745, 7997633456.

33&50 లక్షలకు ఇండిపెండెంట్ హౌస్ 130&150 Sq.yds 900 & 1000 Sft పెందుర్తి దగ్గర. 4 లక్షల Plot 4 సంజలకు రెడ్డిపల్లి. NH రోడ్ ఫేసింగ్ రిజిస్ట్రేషన్. 9676304048, 7661970899.

Ready to Occupy 2 BHK Deluxe Flat for sale, Lift, Car Parking, Generator, CC cam's, Solar, Fire Safety, OHWTC Etc. Adarsh Nagar. Opp S-Convention Beside Royal Enfield Bullet Show Room. Vizianagaram. 9177066989.

HOUSE FOR SALE

126 గజాల్లో ఇండిపెండెంట్ E/F (2 B/R) 2 ఫ్లోర్ బిల్డింగ్, పులగానిపాలెం రోడ్డు దుర్గానగర్ గుడిదగ్గర కలదు. & పెందుర్తి సాయిమఠం వద్ద 676 గజా కలదు. © 8121562513, 9299998924.

డాల్ఫిన్‌హోటల్ దగ్గర 75 Feet రోడ్‌లో 50 చ॥గజాల 3 అంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ E/F తో అమ్మకం కలదు. Ph: 9666542100/ 9121353565.

అనకాపల్లి లక్ష్మీదేవిపేట 3వ వార్డు రామాలయం దగ్గర 3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికు గలదు. Ph: 8985434447.

అనకాపల్లి ఆనందిని హాస్పిటల్ ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి Cont: 9502839924, 9848039898.

PLOT FOR SALE

Vuda Approved with Gated Community Plots at Sabbavaram Opp. Law University & Tagarapuvalasa, Opp. Oakridge School © 9505893333.

Urgent Sale 220 Sq.Yds. Plot Sale Atchutapuram Junction DTCP Layout 60 Feet Road. Ph: 9949499933, 9951529933.

East Facing, 1210 Sq.Yds, Near Bheemili Beach Road. INS Kalinga. Direct Parties only. Contact: 8464877799, 9392877999.

అందరికీ అందుబాటులో "భూ"యోగం. అలుపెరగని ప్రగతి ప్రయాణంలో 46 వెంచర్లు పూర్తిచేసుకున్న సంస్థ VUDA & DTCP అప్రూవ్డ్ ప్లాట్లపై 50 పైసలు వడ్డీతో 100% రుణ సదుపాయం. © 9347268543.

VUDA PLOTS FOR SALE
Bank Loan, 15 Years Instalments
Near: SIMHACHALAM Main Road : ATCHUTAPURAM
7995881655

VUDA PLOTS FOR SALE Near PENDURTHI JN.,
& Gated Community Near Educational Universities
Bank Loan, 15 Years Instalments
VENUGOPAL, Director Terracon Projects
7995106813

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్ఫర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 96031 45395.

100% డెవలప్‌మెంట్స్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y'జం॥ రామనారాయణ దగ్గర్లో & జాతీయ రహదారి NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్స్, విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో. © 9246644499.

100 గజాలు రూ॥ 3,80,000లు మెయిన్ రోడ్డుకి ఆనుకొని సబ్బవరం మరియు అనకాపల్లిలో అతి తక్కువ ధరలో ఇళ్ళ స్థలాలు కలవు. © 8143172737.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండిపెండెంట్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

VUDA పెందుర్తి ప్రపోజ్డ్ హైవేకి 300 మీ॥ L.P: 7/16 @ 7,500/- కొత్తవలస LP: 60/16 @ 3,800/- & పామ్‌లేండ్ @ 2,200/- కన్వర్షన్‌తో. స్పాట్ రిజి॥ © 9885957795.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుకొను వీలుగా ఉడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్స్ సంప్ర॥ 9908193607.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥ హైవే దగ్గరలో & అచ్యుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి సబ్బవరం వెళ్ళే 100 అ॥ రోడ్డుని ఆనుకొని గొల్లలపాలెం వద్ద గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో VUDA ప్లాట్స్ కలవు. 9154146234, 8498813456.

విశాఖజిల్లాలో అతి తక్కువ ధరలో బస్ ఫెసిలిటీతో విలేజ్ ఆనుకొని ఇంటి స్థలం చ॥గ॥ 1100/-కే విత్ ఆర్.జి.తో & DTCP అప్రూవల్ ప్లాట్స్ 1600/-కే © 8121532500.

COMMERCIAL SPACE FOR SALE

500 SFt North Facing Deluxe Office Space for Sale at Sankaramatam, VSP @ 20 Lakhs only. Cell: 9848194304.

LEASE / SALE

SALE / LEASE (Commercial Space)
1750 Sft. Commercial Space, 3rd floor in Audi Show Room Complex, Near Swarnabharati Stadium
9848196248
9951307380

REPAIRS

శ్రీరామ్ రిఫ్రిజిరేషన్స్ : 1 ఫోన్‌కాల్‌తో మీ ఇంటివద్దనే అన్ని కంపెనీల AC, ఫ్రిజ్, వాషింగ్ మిషన్లు, TV గ్యారంటీ రిపేరు (25 సం॥ Exp. సంస్థ) 5 సం॥ వారంటీ. © 9247259902.

TV REPAIR

దిలీప్ 9849404847 మీ TV రిపేరా? మీ ఇంటివద్దనే రిపేరు Ex. Enggచే అన్ని కంపెనీల TV, LED, LCD, A.C వాషింగ్‌మెషిన్, ఫ్రిజ్ 1 గం॥ స్పాట్ రిపేరు. (25 సం॥ల సంస్థ) 5 Yrs. వారంటీ ఛార్జి 49/-.

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్ స్పాట్ రిపేరు. (25 సం॥ల సంస్థ) 5 Yrs వారంటీ. ఛార్జ్ 49/-. SS ఎలక్ట్రానిక్స్

TO-LET

2BHK - 24Hr. Water Car Parking 1st Floor Independent House Seethammadhara NRI to SFS School Rd. Call: 9866301250.

TO-LET
2400 Sft. 2nd Floor with AC., Chambers
1000 Sft. 4th Floor
800 Sft. Top Floor
Elbee Classics
Sankaramtham MainRoad Near Vijaya Ganapathi Temple, Opp. SBI, VSP
9440316761, 9246616761

JOBS

A Fast Growing AP No-1 Org. Reqs... (1) Manager Chief, 2) Development Officer. M/F Age: 30+. Income Pakg: 20L & 12L P.A. The above position & pakgs will be Finalised in Intrw: Today & Tomorrow. 2/4 Wheeler will be given 1st Priority. © G. Rama Rao, DGM. 9553529529.

Medical Coding Medlines Provides Training with 100% Placement Guidance in just 45 days. © 9866444667, 6646606. www.medlines.in

Wanted Female Telecallers for Idea Postpaid Sales Salary 6000 & Incentives Earn upto 13000/- © 9000162577.

Business Rep. good contacts with Corporate Co/Banks to Book accommodation for Service Apartments © 9849304889.

Wanted Female Telecallers for a Reputed BPO Company. For further details Qlf: 10th - above Pls. Contact: 7995066366.

Wanted Telecallers, Marketing Executives. Salary + Incentives. Call: 7997995377, 9347675066.

Wanted Delivery Executives for E Commerce Industry Salary upto 14,000/- Cell No: 9493153695, 8919968237.

Marketing Executives Below 30 yrs well exp. in Marketing Industrial Products with PSU / Pvt Industries. Own vehicle pref. © 9849339098, 6641502.

Wanted Parttime Job (Female) Qly: Degree. Near Govt. Polytechnic College backside, Visakhapatnam. Cont: 7093408039.

Wanted Experienced / Non experienced Male Staff to work in retail medical shop at Gajuwaka. Salary Rs. 8000/-. © 7330686169.

SBI లైఫ్‌లో కన్సల్టెంట్స్, S.O's కావలెను. పార్ట్‌టైమ్ కొరకు Rtd, VRS, హౌస్‌వైఫ్స్, బిజినెస్‌మెన్స్, టీచర్స్ ఆడిటర్స్. Age: 28-60 పాన్‌కార్డుతో సంప్ర: © 8886393888.

వైజాగ్‌లో No-1 రియల్‌ఎస్టేట్ కంపెనీలో పార్ట్/ఫుల్‌టైమ్ మార్కెటింగ్ చేయుటకు బిల్డ్ ఏజెంట్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. © 9866399787.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు 30సం॥ పైబడిన M/F, డిగ్రీ/ B.Tech/ Diploma & రిటైర్డ్/ VRS కావలెను. © 9440511407, 7780199595.

18 సం॥రాల నుండి 40 సం॥రాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు PMKVY ప్రోగ్రాం ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఫ్రైజింగ్ నందు ఉచిత శిక్షణ. ఆపై ఉద్యోగం కల్పించబడును. సం॥ 9505056609, 7995057636.

ప్రముఖసంస్థలో పనిచేయుటకు మేనేజర్స్ టెలికాలర్స్ మరియు లీడర్స్ ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. స్త్రీ/పురుష అభ్యర్థులు సంప్రదించవచ్చును. © 9493640600, 9493640700.

సంపాదనే ధ్యేయంగా కృషి పట్టుదలతో మీకు నచ్చిన చోట నుండి ప్రముఖ ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేయుటకు కావలెను. నెలకు 20 వేల నుండి 50 వేల వరకు సంపాదన అవకాశం పార్ట్ / ఫుల్ టైం 7095817777.

Image Beauty Parlourలో పనిచేయుటకు బ్యూటీషియన్స్ కావలెను & అడ్వాన్స్ బ్యూటీ కోర్సులు నేర్పబడును. స్త్రీలకు మాత్రమే. © 9866588656, 8328683872.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. అర్హత B.Com / M.Com & Telecallers కావలెను. అర్హత Any డిగ్రీ. 9848577745, 9666694545.

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు PROలు (ఫీల్డ్ వర్క్స్‌కు) కావలెను. జీ॥ 7 వేలు + అలవెన్స్. Any డిగ్రీ. 9848577745, 9666694545.

భూమాత రియల్‌ఎస్టేట్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన M/F మార్కెటింగ్ లీడర్స్ కావలెను. MBA వారికి ప్రాధాన్యత. జీతం + కమీషన్. శ్రీరామ్: 7997817767.

డాటా ఎంట్రీ వర్క్స్ కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

Apollo Med skills (ఆరిలోవ) ద్వారా ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులకు Dialysis Cardiac Care, OT కోర్సులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. © 9030355699 / 9030355799.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ మెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. మంచి జీతం, భోజన వసతి కలదు. & లేడీ హెల్పర్స్ సా॥ 5 to 9.30 PM జీతం. 9030044105.

మీ జిల్లాలోనే, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌ఛార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree © 8142900853/ 8297786201

MNC, షాపింగ్‌మాల్, హోటల్స్, హాస్పిటల్‌లో పనిచేయుటకు 10th to డిగ్రీ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, కౌన్సిలింగ్, అకౌంట్స్, మేనేజర్, హెల్పర్స్, సెక్యూరిటీ (ఫుడ్+ వసతి) జీ॥- 10,000 to 35,000 © 70361 39196/ 88854 94861.

B.Tech., డిప్లొమా, I.T.I., M.Sc., B.Sc., B.ఫార్మా, M.ఫార్మా, 10th to డిగ్రీ కంప్యూటర్ ఆపరేటర్స్, కౌన్సిలర్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ (ఫుడ్+వసతి). జీ॥ 10,000 to 30,000. © 8885494368 / 7032226195.

రెడీమేడ్ షాపులో 1 సం॥ అనుభవం గల సూపర్‌వైజర్ (పు) 12,000/- + ఇన్సెంటివ్, కస్టమర్ రిలేషన్ స్టాఫ్ స్త్రీ/పు 8000/- + ఇన్సెంటివ్. తిలక్ గార్మెంట్స్, ద్వారకానగర్, వైజాగ్. 7659961994.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont: 9989452173

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్స్, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. © 70975 23055, 70973 22984.

FACULTY / TEACHERS

Teachers for I-Vth all Subjects, * VI- Xth Phy, Eng & Maths, * Tutors 3.30 PM- 7 PM * Aya 8 AM- 6 PM Ct: Quincy School 153/8, MVP Colony. Ph: 2783969, 9440693003.

DRIVERS

UBER (ఉబర్)లో కారు నడుపుటకు అనుభవం కల్గి బ్యాడ్జ్ నెంబరు ఉన్న ఫుల్‌టైమ్ డ్రైవర్లు కావలెను. సిటీలో ఉన్న వార్కి ప్రాధాన్యత. జీతం: 13,000/- PM © 9948784272.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors Requirement of BHMS Doctors for Corporate Homeopathy Clinic. Best Salary With Accomodation for More Details © 9052542325

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను: విశాఖ సిటీ & ఆటోనగర్ ఏరియాల్లో పనిచేయుటకు. జీతము: 7,000/- - 10,000/-. సంప్ర: 8919438353, 9849959220.

వైజాగ్ సిటీ, డాక్‌యార్డ్, పోర్టు, స్టీల్‌ప్లాంట్, పరవాడ, అచ్యుతాపురం, గాజువాక, మదురవాడ, మద్దిలపాలెం, RK బీచ్‌కి పనికొరకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10th పాస్, జీతం 15,000/-, 20,000/- రూము, భోజనం కలదు. Ph: 8019453700.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., © 97016 95555.

13 రో॥ రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బికనీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటుఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులను సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR CLASSIFIED
గమనిక: ఆదివారం రోజున క్లాసిఫైడ్ ప్రకటన కావలసినవారు శుక్రవారం సాయంత్రం 7గం॥ల లోపు ఇచ్చి సహకరించవలసినదిగా కోరుచున్నాము.
UPTO 5 LINES - 510/- 5% GST అదనం
3 ADS SPL. PACKAGE - 1300/-
Please Call:
80085 97604, 80087 09365

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

పరిశ్రమలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి) స్వీకరించారు. కవాతు పేరేడ్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో జిల్లా సాధించిన ప్రగతి, సంక్షేమ పథకాల అమలు అంశాలను తన ప్రసంగంలో మంత్రి ప్రస్తావించారు. ఏకగవాక్ష విధానంలో జిల్లాలో ఇంతవరకూ 1,829 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

★ జిల్లాలో పర్యాటక రంగ ప్రగతికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. రూ. 5 కోట్లతో లంబసింగి రిసార్టులు, రూ. 3 కోట్లతో దల్లపల్లి రిసార్టులు, రూ. 2 కోట్లతో మంగమారిపేట మెరీనా బీచ్ అభివృద్ధి, రుషికొండ, యారాడ బీచ్‌లలో వసతుల కల్పన వంటి పనులను ఈ ఏడాదిలో పూర్తి చేయనున్నాం. ★ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే తొలిసారి మహిళల పేరుతో 51,611 ఇళ్ల పట్టాలను విశాఖలో పంపిణీ చేశాం. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇతర యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. ★ వుడా ఆధ్వర్యంలో హెలీటూరిజం, కైలాసగిరిపై స్కై టవర్, టీయూ-142 యుద్ధ విమాన మ్యూజియంలను త్వరలో ప్రారంభిస్తాం.

★ రూ. 1602 కోట్లతో ఆకర్షణీయ నగరంగా విశాఖను తీర్చిదిద్దే పనులు చేపట్టాం. నిరంతర మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యం, ఆకర్షణీయ వీధులు, పచ్చదనం, భూగర్భ విద్యుత్తు లైన్లు, తీరప్రాంత రక్షణ, బీచ్ రోడ్డుల అభివృద్ధి, అందరికీ గృహాలు తదితర ప్రతిపాదనలతో కార్యాచరణ రూపొందించాం. ★ ఐటీ రంగ ప్రగతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఫిన్‌టెక్ టవర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తున్నాం. ★ జాతీయ రహదారుల విస్తరణ పనులను చేపడుతున్నాం. రూ.1900 కోట్ల ఖర్చుతో 284 కిలోమీటర్ల నిడివితో రెండు జాతీయ రహదారుల పనులను చేపట్టేందుకు డీపీఆర్ నివేదిక సిద్ధం చేశారు. రాజమహేంద్రవరం- విజయనగరం నడుమ రూ. 3 వేల కోట్లతో రెండు వరుసల రహదారిని ఏర్పాటుచేస్తున్నాం. ★ విశాఖను క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం. కొమ్మాదిలో మినీ స్టేడియం, నగరంలోని మున్సిపల్ స్టేడియంను రూ. 3కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేసేందుకు పనులను చేపట్టాం.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు సంస్థ అయిన ACOUSTIC VISION ASSOCIATES (OPC) PVT. LTD. (AVTECH) Director M. Anil Verma, # ఫ్లాట్ నెం. 304, సత్యం ప్లాజా, 3వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం వారిచ్చిన భోగట్టా ప్రకారం ఈ బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

నా క్లయింటు సంస్థ BURGAN EQUIPMENT CO., Kuwait కంపెనీ ఫ్రాంచైజీ అయి ఉన్నది. కువైట్ కంపెనీతో నా క్లయింటు కంపెనీకి ఉన్న ఒప్పందం ప్రకారం నా క్లయింటు యొక్క సంస్థ నుండి కొంత మంది BURGAN EQUIPMENT CO., కువైట్ వెళ్ళుటకు నా క్లయింటు కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని మెడికల్ చెకింగ్‌కు ముంబాయి వెళ్లి మెడికల్ చెకింగ్ అనంతరం మరలా విశాఖపట్నం వచ్చినారు.

ఇట్లుండగా మరికొందరు కంపెనీపై అసత్య ప్రచారములు చేయుటవలన కంపెనీ ప్రోసెస్‌లో జాప్యం జరిగి సమయం వృథా అవుతున్నది. అందువలన ఇరు కంపెనీల వారు కలిసి వీసా లిమిటేషన్ అయిన వెంటనే విశాఖపట్నం నుండి కువైట్ వెళ్లుటకు అందరికీ తగు ఫ్లైట్ టికెట్స్ తీయుటకు నిర్ణయించుకొనుట జరిగినది. ఇప్పటి వరకు వీసా Stamping అయిన పాస్‌పోర్టులను తేది. 19-08-2017 శనివారం ఉ॥ 11.30 గం॥లకు VJF PRESS CLUB నందు కంపెనీవారు వారిచే ఏర్పాటు చేసిన టీమ్ లీడర్స్‌కు ఇచ్చుటకు నిర్ణయించుకొని ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

MUMMIDISETTY SUNEEL
Advocate, Visakhapatnam.
Cell : 9849668442

అడ్డదారిన భూ బదిలీ

యజమానికి తెలియకుండానే మార్చేశారు

పోరాడినా ఫలితం లేక.. సిట్ దృష్టికి సమస్య

ఈనాడు, విశాఖపట్నం

యజమానికి తెలియకుండానే ఆ భూమిలో కొంత భాగం వేరొకరి పేరిట బదిలీ చేశారు. తప్పుడు పత్రాలు సృష్టిస్తే.. అధికారులు గుడ్డిగా సంతకాలు చేసి హక్కులు కల్పించారు. తెరవెనుక ఏం తంతు జరిగిందోగానీ.. ఒకరి భూమి మరొకరి సొంతమయ్యింది. విషయం తెలిశాక న్యాయం చెయ్యండని పోరాడితే ఎవరికివారు దాటేస్తూ కాలయాపన చేశారు. ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే.. భూ బదిలీ నిజమేగానీ.. అంటూ సమస్య పరిష్కారానికి నాన్చుడు బేరం పెడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా న్యాయం దక్కకపోవడంతో విసిగి వేసారిన బాధితుడు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దృష్టికి సమస్య తీసుకొచ్చాడు. వివరాల్లోకి వెళ్తే..

పెందుర్తి మండలం చింతలఅగ్రహారంలోని సాయిరాం వీధికి చెందిన దాడి సింహాచలంకు 3.2 ఎకరాల భూమి ఉంది. తండ్రి మరణానంతరం కొన్నాళ్లకు ఈ భూమిని తన పేరిట మార్చుకోడానికి సింహాచలం కుమారుడు సన్యాసిరావు రెవెన్యూ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అసలు వ్యవహారం బయటపడింది. 2001లో చనిపోయిన సింహాచలం 2006లో భూములు అమ్మినట్లు కొందరు దొంగపత్రాలు సృష్టించి రెవెన్యూ అధికారుల ఆమోదం పొందిన విషయం, సర్వే నంబరు 143/11, 14లో 94 సెంట్ల భూమిని వేరొకరి పేరిట మార్చేసిన విషయం తెలిసింది. దీంతో లబోదిబోమన్న బాధితుడు చర్యలు తీసుకుని భూమి అప్పగించాలని రెవెన్యూ అధికారులను ఆశ్రయించాడు. పోయిన భూమి ఎలాగూ పోయింది.. ఉన్న భూమికి పట్టాదారు పాసుపుస్తకాలిస్తాం తీసుకోండంటూ ఒప్పించే ప్రయత్నం చేశారు.



భూమిని దక్కించుకోడానికి ప్రయత్నాలు చేస్తున్న రమేష్

కొందరి నుంచి బెదిరింపులూ ఎదురయ్యాయి. సన్యాసిరావు నిరక్షరాస్యుడు కావడంతో పోరాడే పరిస్థితి లేకపోయింది. దీంతో అతడి కుమారుడు దాడి రమేష్ తాత నుంచి హక్కుగా వచ్చిన భూములను దక్కించుకోడానికి న్యాయ పోరాటానికి దిగాడు. సమాచార హక్కు చట్టం ఆసరాగా సుదీర్ఘంగా పోరాడాడు. తాత మరణ ధ్రువీకరణ పత్రాన్ని కేజీహెచ్ నుంచి తెచ్చి అధికారుల ముందుంచాడు. దీంతో ఎట్టకేలకు దిగొచ్చిన రెవెన్యూ అధికారులు దాడి సింహాచలం పేరుతో ఉన్న 3.2 ఎకరాల భూమిలో 94 సెంట్లు సుబ్బారావు పేరుతో నమోదయినట్లు తేల్చారు. న్యాయం చెయ్యడంలో మాత్రం మొండికేశారు.

సిట్ దృష్టికి.. : భూ యజమాని ప్రమేయం లేకుండా తప్పుడు సంతకాలతో భూమిని వేరొకరి పేరిట బదిలీ చేసిన వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దాడి సింహాచలం మనవడు రమేష్ ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఫిర్యాదు చేశాడు. భూమికి సంబంధించి తన దగ్గరున్న ఆధారాలు, రెవెన్యూ అధికారుల సమాధానాలు వారి ముందుంచాడు. న్యాయం కోసం వెళ్తే కొందరు పెద్దలతోపాటు, రెవెన్యూ అధికారుల బెదిరింపులనూ వారి దృష్టికి తీసుకెళ్లాడు. కూరగాయలు అమ్ముకుని జీవించే తమ కుటుంబానికి ఇటు పోలీసులు, అటు రెవెన్యూ అధికారులెవ్వరూ న్యాయం చెయ్యలేదని సిట్ విచారణలో న్యాయం జరుగుతుందని భావిస్తున్నట్లు రమేష్ 'ఈనాడు'తో చెప్పారు.



81వ జన్మదిన శుభాకాంక్షలు
నా ధర్మపత్ని
నా ALTER EGO
(బహిఃప్రాణం)
శ్రీమతి జి.వెంకమాంబ
ఆమె ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ...
శ్రీమతి జి.వెంకమాంబ | భర్త: జి.వి.రాఘవరావు

కలెక్టరేట్ వేదికగా గణేశ్వరరావు మంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి) కలెక్టరేట్ నుంచి సీరియల్ నెంబర్ల వారీగా వివిధ మండలాలకు వెళ్తుంటాయి. ఏఏ మండలాలకు ఏఏ సీనియర్ నెంబర్లు పట్టాదారు పాసుపుస్తకాలు పంపారన్న వివరాలు కచ్చితంగా నమోదు చేస్తారు. అయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పంపేటప్పుడే కొన్ని పుస్తకాల్ని పక్కకు తప్పించినట్లు తెలుస్తోంది. ఆయా అక్రమాలు చేయడానికి గణేశ్వరరావుకు సహకరించిందెవరన్న అంశాలపై కూడా పోలీసులు దృష్టి సారించారు. గణేశ్వరరావు ఆయా పట్టాదారు పాసుపుస్తకాలను సుమారు 15 ఏళ్ల కిందటి నుంచే పక్కదారి పట్టిస్తున్నట్లు భావిస్తున్నారు. వాటిని భద్రపరచుకుని తన అక్రమాలకు యథేచ్ఛగా వినియోగిస్తున్నాడు. ఆవిధంగా అసలు ఎన్ని పట్టాదారు పాసుపుస్తకాలను పక్కదారి పట్టించాడన్నది కూడా ప్రస్తుతం పోలీసు, రెవెన్యూ అధికారుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.



సీతంపేట ఏరియాలో గణేశ్వరరావు ఉంటున్న ఇల్లు

మాజీ సైనికులకు మాయమాటలు: రక్షణ శాఖలో విధులు నిర్వర్తించిన వారికి ప్రభుత్వం భూములు కేటాయిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆయా భూములను రెవెన్యూ అధికారులే కేటాయించాలి. అందుకు రెవెన్యూ అధికారులు మాజీ సైనికులకు చుక్కలు చూపిస్తుంటారు. రకరకాల కారణాలు చెప్పి తిప్పించుకుంటూనే ఉండడం పరిపాటి. ఆ విధంగా ఇబ్బంది పడుతున్న మాజీ సైనికులు బొచ్చా లక్ష్మణరావు, అనసూరి సత్యనారాయణలు తమకు భూమి కేటాయించాలని కోరుతూ కలెక్టరేట్‌కు వెళ్లగా కొందరు దళారులు గణేశ్వరరావు వద్దకు వెళ్తే పని సునాయాసంగా అయిపోతుందని, అధికారికంగా ఆయా భూములు దక్కించుకోవాలంటే ఎన్నేళ్లు పడుతుందో తెలియదని సలహా ఇచ్చారు. అప్పటికే విసిగిపోయి ఉన్న ఆ ఇద్దరు మాజీ సైనికులు గణేశ్వరరావును ఆశ్రయించారు. తనకు సగం వాటా ఇస్తే ఆయా భూములు వెంటనే ఇప్పించేట్లు చేస్తానని చెప్పి వారితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో వారికి సంబంధించిన పత్రాలు, ఫొటోలు, సంతకాలు అన్నీ తీసుకుని వారి పేర్లు 1బి రిజిస్ట్రర్లలో నమోదు చేశాడు. రెవెన్యూ అధికారుల సంతకాల్ని ఫోర్జరీ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసేశాడు. ఒక్కొక్కరికీ ఐదేసి ఎకరాల చొప్పున కొమ్మాదిలోని భూమిని ఆయా పాసుపుస్తకాల్లో నమోదు చేశాడు. అయితే ఆయా పట్టాదారు పాసుపుస్తకాలు పొందడానికి గణేశ్వరరావు ఏమి చేశాడన్న విషయం వారికి తెలియదు. పట్టాదారు పాసుపుస్తకం వారి పేరిట రావడం, 1బి రిజిస్టర్లో కూడా వారిపేర్లు ఉండడంతో ఆ ఇద్దరు మాజీ సైనికులు గణేశ్వరరావును పూర్తిగా నమ్మారు. ఆ భూమిని తాము ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్నట్లు వారు కోర్టును కూడా ఆశ్రయించినట్లు సమాచారం. తాజాగా గణేశ్వరరావు అక్రమాలపై శోధించిన పోలీసులు ఆ ఇద్దరు మాజీ సైనికుల్ని విచారించగా ఆ భూమి పొందడానికి గణేశ్వరరావు ఏమి చేశాడన్నది తమకు తెలియదని.... భూమిని వేగంగా పొందాలన్న ఉద్దేశంతోనే తాము ఆయన్ను ఆశ్రయించామని, సగంభూమి వారికి ఇవ్వాలన్న ఒప్పందం కూడా కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అయితే తమ పేరిట ఇంకా భూములు రిజిస్టర్ కానందున పట్టాదారు పాసుపుస్తకాల అసలు కాపీలను గణేశ్వరరావు తన వద్దే పెట్టుకుని జిరాక్స్ మాత్రమే తమకు ఇచ్చాడన్నది మాజీ సైనికుల వాదన. వాస్తవానికి బొచ్చా లక్ష్మణరావు అన్న వ్యక్తి రక్షణ శాఖలో పూర్తికాలం పనిచేయనందున ప్రభుత్వ స్థలం తీసుకోవడానికి అర్హుడు కాదని పోలీసుల దర్యాప్తులో ప్రాథమికంగా తెలిసింది.

బినామీ గుట్టురట్టు?: గణేశ్వరరావుకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్ని చూసుకోవడానికి అత్యంత కీలకంగా వ్యవహరించిన వ్యక్తి ఉదంతం కూడా సిట్ అధికారుల దృష్టికి వచ్చింది. గణేశ్వరరావుకు సంబంధించిన ఏ వ్యవహారాన్ని అయినా ఒక వ్యక్తి అత్యంత చాకచక్యంగా నడిపిస్తుంటాడు. భూముల రికార్డుల ట్యాంపరింగు చేయడం, వివరాల్ని మార్చివేయడం, ఫోర్జరీలు చేయడం తదితరాలన్నీ అతనే నిర్వహిస్తున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. పేరుకు గణేశ్వరరావు కారుకు డ్రైవర్‌గా చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవానికి అతని బినామీగా పలు అక్రమాల్లో పాలుపంచుకున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అధికారికంగా అతడి పేరుని వెల్లడించనప్పటికీ అతని కోసం కూడా పోలీసులు గాలింపులు జరుపుతున్నారు.

అక్కడ కుంభకోణం.. ఇక్కడ సేవాభావం..

కురుపాం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో భూములు మింగిన ఘనుడు గణేశ్వరరావు జిల్లాకు చెందిన వ్యక్తికావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. కురుపాం మండల మొండెంఖల్లు అతని స్వగ్రామం కావడంతో మండలంలో ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశం మాట్లాడుకోవడం కనిపించింది. ఇతను గ్రామంలోని శిథిలమైన ఆలయాన్ని పడగొట్టి సుమారు రూ.70 లక్షల అంచనా వ్యయంతో ఆలయ పునఃనిర్మాణానికి పూనుకోవడం విశేషం. పరదేశీపాలెం భూదందాలో లంకాజోడు గ్రామానికి చెందిన ఆరిక గుంపస్వామి పేరున భూములు ఉన్నట్లు దస్త్రాల్లో ట్యాంపరింగ్ చేశారు. శ్రీకాకుళం సాయుధ పోరాటంలో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వంతో పోరాడి జైలు జీవితాన్ని గడిపిన గుంపస్వామి చరిత్రను ఇప్పటికీ గిరిజనులు గుర్తు చేసుకుంటారు. అతని కుమారుడు ఆరిక విప్లవకుమార్ ప్రస్తుతం వలసబల్లేరు పంచాయతీ సర్పంచిగా ఉన్నారు. గతంలో తెదేపా మండల పార్టీ కన్వీనర్‌గా పనిచేశారు. భూదందాలో 4.05 ఎకరాలు భూమి ఆయనకు ఉన్నట్లు రికార్డుల్లో చూపించారు.



మొండెంఖల్లులో నిర్మాణంలో ఉన్న దేవాలయం

ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు గ్రహీతకు హృదయపూర్వక శుభాకాంక్షలు



A.P. ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
చేతుల మీదుగా I.P.M.ను
అందుకుంటున్న
D.S.P. రెడ్డి శ్రీనివాస్ గారు



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలకు గాను కేంద్ర ప్రభుత్వము అందించే ఇండియన్ పోలీస్ మెడల్ (I.P.M.)ను తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌ॥శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా తీసుకుంటున్న మాకు అత్యంత ఆప్తుడు, శ్రేయోభిలాషి, మిత్రుడు, విశాఖ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం D.S.P. రెడ్డి శ్రీనివాస్ గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మీ మిత్రులు.....
చుక్క శ్రీనివాస్ DSP, విజిలెన్స్
అన్నెపు నర్సింహమూర్తి ACP, East, VSP



యేగిరెడ్డి తిరుపతి నాయుడు
అక్షయ కన్‌స్ట్రక్షన్ అధినేత
98661 38660

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం

Downloaded from PaperBoyApp https://goo.gl/

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ కొడుతున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సేవల్లో తరించారు...

పురస్కారం సాధించారు...

✦ 416 మందికి ఉత్తమ సేవా పతకాలు ✦ హోంమంత్రి చినరాజప్ప చేతులమీదుగా స్వీకరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన 416 మందికి 71వ స్వాతంత్ర్య వేడుకల్లో పురస్కారాలను జిల్లా యంత్రాంగం అందించింది. ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు పోలీసు కవాతు మైదానంలో జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అందించారు. అవార్డులు అందుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.

✦ **జిల్లా అధికారులు:** ఎ.కల్యాణచక్రవర్తి తదితరులు ✦ **పోలీసు అధికారులు:** శ్రీనివాసరావు, రవిశంకర్

✦ **ఉప కలెక్టర్లు:** ఎ.సుబ్బరాజు తదితరులు

✦ **తహసిల్దార్లు:** కె.వి.ఎస్.రవి, పి.అంబేడ్కర్, పి.ఉమామహేశ్వరరావులతో సహా 37 మంది

✦ **ఎంపీడీవోలు:** కె.హరిప్రసాద్, ఇ.సందీప్, పూర్ణిమదేవి, సువర్ణరాజు, ఉమామహేశ్వరరావు, రమేష్‌రమణ

✦ **జీవీఎంసీ:** ఎస్‌ఈ పి.ఆనందరావుతో సహా 11 మందికి పురస్కారాలు అందాయి.

✦ **వుడా:** ఈఈ భవానిశంకర్, పరిపాలనాధికారి వి.వి.ఎన్.డి.ప్రసాద్‌లతో సహా 8 మంది

✦ **వ్యవసాయశాఖలో** 8 మందిని అవార్డులు వరించాయి.

✦ **ఈపీడీసీఎల్:** డీఈ బి.వేదమూర్తితో సహా ఆరుగురు

✦ **పౌరసరఫరాలు:** ఏఎస్‌వో కె.మధుసూదనరావుతో సహా అయిదుగురు, పౌరసరఫరాల సంస్థలో ఎ.ఎం. కె.భాస్కరావుతో సహా ఇద్దరికి పురస్కారాలు వచ్చాయి

✦ **వాణిజ్య పన్నుల శాఖ:** సీటీవో పి.శ్రీనివాసరావుతో సహా 14 మంది

✦ **డ్వామా:** అదనపు పీడీ డి.వి.మల్లికార్జునరావుతో సహా 19 మంది

✦ **డీఆర్‌డీఏ:** సహాయ ప్రాజెక్టు అధికారి బి.రమేష్‌తో సహా 11 మంది

✦ **వైద్య ఆరోగ్యశాఖ:** డాక్టర్ ఎల్.బి.ఎస్.హెచ్.దేవితో సహా 13 మంది

✦ **నగర పోలీసు విభాగం:** ఏసీపీలు బి.వి.ఎస్.నాగేశ్వరరావు, వై.గోవిందరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ టి.వి.ఆర్.కె.కుమార్‌తో సహా 80మంది

✦ **గ్రామీణ ఎస్పీ కార్యాలయం:** అదనపు ఎస్పీ జి.శ్రీకాంత్, ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి, డీఎస్పీ పి.అనిల్‌కుమార్, ఎం.మహేంద్రతో సహా 70మంది ✦ మిగతా అన్ని శాఖల్లో ఇద్దరు నుంచి నలుగురు వరకు ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలను అందించారు.

✦ శతశాతం మరుగుదొడ్లు కట్టించినందుకు పరవాడ మండల పరిధిలోని వెన్నెలపాలెం గ్రామ సర్పంచ్ బండారు మాధవీలత, సేవా సంస్థలకు సంబంధించి స్నేక్ క్యాచర్ రొక్కం కిరణ్‌కుమార్, కె.రత్నకుమార్, వినియోగదారుల సంఘాల నుంచి పి.కె.లింగేశ్వరరావు, కాండ్రేగుల వెంకటరమణ, ఐ.పి.ధర్మ తదితరులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



హోం మంత్రి నుంచి అవార్డులందుకుంటున్న సత్యసాయిశ్రీనివాస్(డీఆర్‌డీఏ పీడీ), ఆర్.రమేష్(జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి), ఎ.శ్రీనివాస్, వి.శంకరావు(ఏసీపీలు), సి.చంద్రశేఖర్‌రెడ్డి(డీఆర్‌వో), జి.నాగమణి (డీఈవో), టి.వి.సూర్యప్రకాష్‌రావు (ఎలక్ట్రికల్ ఎస్‌ఈ), జాన్ గాల్లోయట్ (డి.ఎస్.డి.ఒ), జి.అర్జున్ (కేజీహెచ్ సూపరింటెండెంట్), ఎస్.వెంకటేశ్వర్‌రావు (డీటీఓ), టి.రవికుమార్ (ప్రభుత్వ న్యాయవాది), ఎస్.రాధారాణి (ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్), ఎం.వి.గోవిందరాజులు (స్టీల్‌ప్లాంట్ ఎస్‌డీసీ), ఎం.వి.సూర్యకళ (అనకాపల్లి ఆర్డీవో), డి.వేణుగోపాల్ (పాడేరు ఆర్డీవో), ఎ.సిరి (సెట్విస్ సీఈఓ) (కుడి నుంచి ఎడమకు)



స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు డి.ప్రమీలాగాంధీ, ఎం.రాజేశ్వరి, జి.జవహర్‌లాల్ నెహ్రూ, సి.హెచ్.సత్తిబాబు, బి.వి.రమణ, కె.పద్మలత, బి.ఎస్.ప్రకాష్‌రావు (ఏఓ కలెక్టరేట్), కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పి.నరసింహమూర్తి, బి.ఎస్.ఎన్.మూర్తి, కె.వి.రామలక్ష్మి, బి.వి.రమణి, తహసిల్దార్లు పి.రామారావు, కె.వి.ఈశ్వర్‌రావు, బి.రవికుమార్, పి.శేషశైలజ (కుడి నుంచి ఎడమకు)



డి.సీతారామరాజు (డిప్యూటీ తహసిల్దార్ డి.సెక్షన్), పి.లచ్చపాత్రుడు (సహాయ తహసిల్దార్), వై.గణేష్ (ఆర్.ఐ), బి.రవిశంకర్ (ప్రత్యేక ఆర్.ఐ.), సి.హెచ్.రవికృష్ణ(ఆర్.ఐ.), కె.ఇ.రాజవినీత్ (జె.సి.సి.సి), టి.పద్మావతి (ప్రొఫెసర్ ఎ.ఎం.సి), సి.శివకళ్యాణి (అసోసియేట్ ప్రొఫెసర్), కె.దుర్గాసురేఖా (సీటీవో), వి.వి.ఎన్.డి.ప్రసాద్ (ఏఓ వుడా), ఎం.వి.సుబ్బారావు, జి.శ్రీనుబాబు (జర్నలిస్ట్), ఆర్.కె.భాస్కర్ (ఈఈ పంచాయతీరాజ్), బండారు మాధవీలత (వెన్నెలపాలెం సర్పంచ్), కె.భాస్కర్‌రావు (సీఎస్‌సీ), వెంకట్రావ్ (ఫొటోగ్రాఫర్) (కుడి నుంచి ఎడమకు)

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన 40 నిమిషాల పాటు భిన్న రకాల ప్రదర్శనలు ఇచ్చారు. ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థి బృందాలకు హోంమంత్రి చినరాజప్ప జ్ఞాపికలను బహూకరించి అభినందించారు. మధురవాడ విజయం హైస్కూలు విద్యార్థుల ఆధ్వర్యంలో "పాడుదాం స్వేచ్ఛా గీతం..", జ్ఞానాపురం సేక్రెడ్ హార్ట్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో 'శక్తి అమృతం', 'యుక్త అమృతం', మల్కాపురం జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో 'మా తుఝే సలాం..', పెన్ హైస్కూల్ విద్యార్థులు స్వచ్ఛభారత్, మాధవదార జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో 'జయహో.. జయహో', పద్మనాభంకు చెందిన స్ప్రింగ్ ఫీల్డ్ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో 'సత్యం పలికే హరిశ్చంద్రుడు..' అనే నృత్య రూపకాలను ప్రదర్శించారు.

శకటాల ప్రదర్శన...: వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిపై శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయశాఖ, పసుసంవర్ధక శాఖ, గృహనిర్మాణం, డీఆర్‌డీఏ, జీవీఎంసీ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ, 108 తదితర శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన సాగింది.

రూ.135.65కోట్ల విలువ చేసే ఆస్తుల పంపిణీ

చెక్కుల అందజేత..

వేడుకల్లో భాగంగా 4,355 మంది లబ్ధిదారులకు రూ.135.65 కోట్ల విలువ చేసే ఆస్తులను పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 3,696 మంది స్వయం సహాయక గ్రూపులకు రూ. 122.06 కోట్లు, బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 15 మందికి రూ. 46.50 లక్షలు, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 592 యూనిట్లకు రూ.12.96 కోట్లు, 20 మంది దివ్యాంగులకు రూ. 1.14 లక్షలు, సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 32 మంది లబ్ధిదారులకు రూ. 15.60 లక్షల చొప్పున రుణాలను హోంమంత్రి చినరాజప్ప, కలెక్టర్, జేసీ, ఇతర సీనియర్ అధికారులు పంపిణీ చేశారు.



తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకల్లో పలు విభాగాల్లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులకు సీఎం చంద్రబాబు పురస్కారాలు అందజేశారు. వీరిలో జిల్లాకు చెందిన అధికారులు వరుసగా..డొక్కా కోటేశ్వరరావు (విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ), బి.అచ్యుతరావు (అడిషనల్ ఎస్పీ, ఆర్‌ఐవో), కింజరాపు ప్రభాకర్ (ట్రాఫిక్ ఏసీపీ), రెడ్డి శ్రీనివాస్(పోలీస్ శిక్షణకేంద్రం డీఎస్పీ), అన్నాబత్తుల వెంకటరావు (విశాఖ రూరల్ స్పెషల్‌బ్రాంచ్), మైలవరపు శ్రీనివాసరావు(ఎస్సై), పులకల మాధవరావు (హెడ్‌కానిస్టేబుల్), ఎం.చంద్రశేఖర్‌రావు (హెడ్‌కానిస్టేబుల్)



భారీ జెండాతో ర్యాలీ

జీవీఎంసీ 66వ వార్డు వైకాపా అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం గోపాలపట్నం పెట్రోల్‌బంకు కూడలి నుంచి కంచరపాలెం వరకు 2 వేల అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి మళ్ల విజయప్రసాద్ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గోపాలపట్నం


పెరేడ్‌ను తిలకిస్తున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప


దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న మల్కాపురం జీవీఎంసీ పాఠశాల విద్యార్థులు

జాతికి హారతి... రెపరెపల భారతి..


జాతీయ జెండాతో దేశ భక్తిని చాటుతున్న ఓ అభిమాని

ఈనాడు, విశాఖపట్నం


ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసం

పోలీసు కవాతు మైదానంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

దేశమంతా గర్వించే జెండా పండగ సందర్భంగా నగరమంతా దేశభక్తి ఉప్పొంగింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఎటుచూసినా మువ్వన్నెల జెండాల రెపరెపలతో వీధులన్నీ కళకళలాడాయి. పోలీసు కవాతు మైదానంలో జిల్లా యంత్రాంగం నిర్వహించిన వేడుకల్లో త్రివర్ణాలతో కూడిన దుస్తులు ధరించి విద్యార్థులు చేసిన దేశభక్తి నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించేలా చిన్నారులు ప్రదర్శించిన పలు నాటికలు ఆలోచింప జేశాయి.




స్వచ్ఛభారత్ పాటకు నృత్యం చేస్తున్న పెన్‌స్కూల్ విద్యార్థులు


ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గృహ నిర్మాణ సంస్థ శకటం


మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శకటం


వెలుగు మహిళా సంఘాల శకటం


ఆకట్టుకున్న గాంధీ వేషధారి


హాజరైన ప్రజాప్రతినిధులు


హాజరైన అధికారులు


చంద్రబాబు వేషధారణలో


వివిధ రకాల పంటల గురించి వివరిస్తూ..


దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న సేక్రెడ్‌హార్ట్ హైస్కూల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు


లబ్ధిదారులకు కారు తాళాలు అందిస్తున్న చినరాజప్ప


జిల్లా మహిళాసమాఖ్య సంఘాల మహిళలకు చెక్కుపంపిణీచేస్తున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, కలెక్టరు ప్రవీణ్‌కుమార్, తదితరులు


నిఘా కెమెరాను చూపిస్తున్న హోం మంత్రి చినరాజప్ప


పాటకు నృత్యం చేస్తున్న మధురవాడ విజయం హైస్కూల్ విద్యార్థులు

Downloaded from PaperBoy App https://goo.gl/yRQ0FT

ప్రతిభ



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేది: *11* సెప్టెంబరు

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేది: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేది: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

